# పత్రికా ప్రకటన

తేది:05.09.2022

ద్రావిడ విశ్వవిద్యాలయంలో భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎమెనో భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి సభలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, రెక్టార్ ఆచార్య టి.అనురాధలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... ఎక్కడో తిరుత్తణిలోని మారుమూల నిరుపేద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినటువంటి సర్వేపల్లె రాధాకృష్ణన్ గారు ఆకాశం ఎత్తులో ఉన్నటువంటి ఆయన మహనీయుని గురించి మనం మాట్లాడటం అంటే మనం అంగుష్టమాత్రులమే అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని ఆయన ఎలా స్వీకరించారు.. పౌరోహితం చేయమని ఆయన తల్లిదండ్రులను అడిగితే లేదు నేను టీచర్‌గానే ఉంటాను అన్నటువంటి మహామేధావి సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అన్నారు. 21 సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి సర్వేపల్లె గారిని అతిచిన్న వయస్సులోనే ఆయనకు ఆచార్య పదవి ఇస్తామని మైసూరు విశ్వవిద్యాలయం వారు పిలవడం ఆయన మేధోశక్తికి నిదర్శనమన్నారు. అతికష్టమైనటువంటి వంటి అంశం తత్త్వశాస్త్రమని, ఆయన 1931–36 ప్రాంతంలోని ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా పనిచేసినటువంటి గొప్ప వ్యక్తి అన్నారు. 1942–46 ప్రాంతంలో రష్యాలో పనిచేశారని, 1948కి ఉన్నత విద్యా కమీషన్ మొదలుపెట్టినప్పుడు సర్వేపల్లి మాత్రమే దీనికి అధ్యక్షులుగా ఉండాలంటూ అప్పట్లో కీర్తిప్రతిష్టలు అందుకున్నటువంటి మహామేధావి అన్నారు. ప్రాశ్చ, పాశ్చాత్య, తత్త్వ శాస్త్రాలని అధ్యయనం చేసి వీటిపై విశేషమైనటువంటి గ్రంథాలను ప్రచురిస్తే శాంతి బహుమతిని బయట ప్రపంచ దేశాలు కొన్నివందల డాక్టరేట్లను ఆయనకు గౌరవార్థంగా ఇచ్చారన్నారు. చివరికి భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన పనిచేశారన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులంటే ఏదైనా మనకు తెలియని విషయాన్ని తెలియజెప్పే వారు ఉపాధ్యాయుడని.. అది ఉపాధ్యాయ వృత్తి కావచ్చు.. ఒక వడ్రంగి వృత్తి, ఒక బంగారు పని వృత్తి లాంటి ఏదైనా తెలియని విషయాన్ని తెలియజెప్పే వారు ప్రతి ఒక్కరూ గురువే అన్నారు. అయితే వీరందరికంటే కూడా ప్రత్యేకమైనటువంటి స్థానం ఉన్నది పాఠాలు చెప్పే గురువుకు మాత్రమే ఉ ందన్నారు. ఉపాధ్యాయుడికి మాత్రమే ప్రతి ఒక్కరూ గౌరవించి నమస్కారం పెడతారని.. ఇంతటి ఉన్నత స్థానంలో ఉన్నటువంటి తాము ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లోని చీకటిని పారద్రోసేవారు ఉపాధ్యాయుడని, కస్తూరి చూడటానికి నల్లగా ఉంటుందని.. దాని పరిమళం అమోఘమని.. అలానే ఉపాధ్యాయుడి వస్త్రాలు, ఆహార్యాన్ని చూసి గౌరవించకూడదని.. ఉపాధ్యాయుడిలో ఉ న్నటువంటి గుణగణాలను చూసి గౌరవించాలన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వర్శిటీలో రిటైర్డ్ అయిన అధ్యాపకులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యుటర్ బాబు, ఆచార్య శ్రీనివాసకుమార్, పీఠాధిపతులు, శాఖాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






Dravidian University
Srinivasavanam, Kuppam – 517 426
TEACHERS' DAY FUNCTION
5th September 2022

